# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు  జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి



మార్కెట్ సీజన్ సందర్భంగా లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడీమేడ్స్‌కు విచ్చేయండి.

విమల్ జంక్షన్

కాపువీధి  ఫోన్ : 25420  నెల్లూరు.

ఆథరైజ్డ్ డీలర్స్  Raymond's


తన స్టూడియో వ్యాపారం కోసం ఈనాడు రామోజీరావు తాపత్రయం

# మద్యనిషేధం రద్దుకు వత్తిడి?

కంచే చేను మేసిందని చెప్తే నమ్మడమెంత కష్టమో, ఈనాడు రామోజీ రావు గారు మద్య నిషేధం సడలింపు కోరుతున్నారని చెప్తితే నమ్మడం అంతే కష్టం ఆయన అంతటి పాపు కార్యానికి పాల్పడ తాడని పసిపిల్లలూ విశ్వసించరు; కానీ అది నిజం; నూటికి నూరుపాళ్ల నిజం.

మద్య నిషేధం రామోజీ రావు గారి కలల పంట; కష్ట ఫలం. నెల్లూరు జిల్లాలోని ఒక చిన్న పల్లెటూరులో ఒకరిద్దరు పేద ఆడపడచుల క్రుడుపు మంటగా మొదలైన సారా ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా, కార్చిచ్చు వలె వ్యాపించ డానికి కారకులు, ప్రేరకులు రామోజీ రావు గారే! ఉద్యమానికి నాంది పల్కిన వాడు ఆనాటి నెల్లూరు కలెక్టర్ శ్రీ కె.

రాజా అయితే, నడిపించిన వారు రామోజీ రావు. ఆయన పాంచజన్యం పూరించిన అర్జునుడైతే, ఈయన పంచ అశ్వాల రథానికి పగ్గాలు పట్టిన కృష్ణుడు. రామోజీ రావు పూనుకొని వుండకపోతే, అది తాటాకుల మంటవలె చల్లారి పోయి వుండేది; నెల్లూరు ఎల్లల లోపలే నల్లిపోయేది. అందుకోసం ఆయన తన పత్రికను, తన ప్రతిష్టను పణంగా పెట్టారు. వార్తల కాగడాలు వెలిగించి, ఉద్యమానికి వెలుగు రేఖలు ఇచ్చారు. పేపరు తెరిస్తే సారాయి గొడవేనా అని పాఠకులు విసుక్కున్నా; అది శృతి మించితే తన పత్రిక సర్క్యులేషన్ పడిపోతుందని ఎందరో భయపెట్టినా లెక్క చేయకుండా, ఉద్యమానికి విస్తృత ప్రచారం కల్పించాడు. ఆయన పట్టుదలే రాష్ట్ర వ్యాప్త మద్య నిషేధానికి కీలక కారణం.

అప్పుడే కాదు – ఆరు నెలల

> జయప్రకాష్ నారాయణను బలిపశువును చేస్తారా?

క్రితం చంద్ర బాబు తన దివాలా ప్రభుత్వాన్ని నిలబెట్టు కోవడానికి మద్య నిషేధం సడలింపుకు నిర్ణయం చేసినప్పుడూ – రామోజీ రావు దాన్ని ప్రతిఘటించారు. చంద్ర బాబు మేలుకోరే వారైనప్పటికీ, ఈ విషయంలో రాజీ పడలేదు. ఆయన బెదరింపుకు భయపడే చంద్ర బాబు ఆ ఆలోచన మాని, రైతులపై పన్నుల భారం మోపే దివాలా కోరు నిర్ణయం తీసుకున్నా రన్నది నిజం. అటువంటి రామోజీ రావు ఇప్పుడు మద్య నిషేధం రద్దు కోరుతున్నారని చెప్తే నమ్మడం కష్టమే కదా? కాని అది నిజం.

హైదరాబాదు శివార్లలో తాను నిర్మించిన ఫిలిం స్టూడియోను బ్రతికించు కోవడానికి రామోజీ రావు గారు తన ఆశయంతో రాజీపడక తప్పడం లేదు. ఆశయం కంటే ఆశ గొప్పది; చెడ్డది కూడా!

దాదాపు 150 కోట్ల పెట్టుబడితో నిర్మించిన స్టూడియో ఇది. దీనిపై మరొక 300 కోట్ల వరకు దశల వారీగా పెట్టుబడి పెట్టి, హాలీవుడ్‌కు ధీటుగా తయారు చేయాలన్నది ఆయన స్వప్నం. సినిమా తీయడానికి కావలసిన సర్వహంగులూ ఇందులో వుంటాయి. నదులు, చెరువులు, నగరాలు, పల్లెటూళ్లు, కొండలు, అడవులు... చివరకు సముద్రం కూడా కృత్రిమంగా సృష్టించే యత్నం చేస్తున్నారు. రికార్డింగ్, డబ్బింగ్, ప్రివ్యూ, కంప్యూటర్ గ్రాఫిక్స్ వంటి సాంకేతిక సౌకర్యాలన్నీ వుంటాయి. లోపలే ఒక ఫైవ్ స్టార్ హోటల్, రెస్టారెంట్లు కడుతున్నారు.

కేవలం తెలుగు సినిమాల కోసమైతే ఇన్ని హంగులు అవసరం లేదు. కాని బొంబాయి నుంచే గాక, హాంకాంగ్ వంటి దేశాల నుండి నిర్మాతలను ఆకర్షించా లన్నది రామోజీ రావు బృహత్ పథకం. నిర్మాతలు డబ్బుతో లోపలకు వస్తే, రీళ్ల డబ్బాలతో వెనక్కి తిరిగి వెళ్లగలిగేలా తన స్టూడియోను తీర్చి దిద్ద బోతున్నా రాయన.

అయితే, ఇటువంటి స్టూడియో ఆసియాలోని ఏ దేశంలోనూ లేదని మెచ్చుకుంటూనే – వచ్చిన నిర్మాతలు వచ్చినట్లే వెనక్కి వెళ్లిపోతున్నారు. పాపం! ప్రారంభోత్సవానికి ముందే రేట్లు బుక్ అయిపో వలసింది కాస్త, అసలు నడుస్తుందా అనే సందేహం కలుగుతుంది. ఇందుకు కారణం – మద్య నిషేధం. విస్కీ లేనిదే పూటెరి పిల్చలేని సినీ జీవులు హైదరాబాదుకు రావడానికి ఇష్టపడడం లేదు. నటీనటులు, సాంకేతిక నిపుణులను ఇక్కడకు రప్పించడం కష్టమని నిర్మాతలు అశక్తత వ్యక్తం చేస్తున్నారట.

అందువల్లే ఆయనలో మద్య నిషేధం సడలింపు కోరిక కలుగుతోంది. ఐఎంఎఫ్ఎల్ వరకు అనుమతించి, సారా నిషేధం కొనసాగించమని ఆయన చంద్ర బాబుకు సూచించారు. ఉప ఎన్నికలు ముగిసిన తర్వాత ఒక పథకం ప్రకారం ఈ సడలింపుకు రంగం సిద్ధమౌ తున్నది. సామాజిక విప్లవం నినాదంతో, ప్రభుత్వ

కొరవ 8 పేజీలో

## వెయ్యికోట్ల సింగరేణి దుబారాపై ప్రజా ప్రయోజన కేసు దాఖలు?

దేశాన్ని ఒక్క కుదుపు కుదుపుతున్న యూరియా, టెలిఫోన్లు, లఖూభాయ్ పాఠక్ వంటి కేసుల తరహాలో, ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ వాదులు, అధికారులపై కూడా ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం నడిపించ డానికి ప్రయత్నాలు జరుగు తున్నాయి. విశేషమేమి టంటే – ఆ కేసులన్నింటి వల్లా దేశానికి జరిగిన ఆర్థిక నష్టం కంటే ఈ సంఘటనలో ప్రజల సొమ్ము అధికంగా దుబారా కావడం!

సింగరేణి కాలరీస్‌లో, రెండవ ఓపన్ క్యాస్ట్ మైనింగ్‌కు సంబంధించి బొగ్గును చిన్న చిన్న ముక్కలుగా నలిపి, గని నుంచి బయటకు రవాణా చేసే కాంట్రాక్టును ఒక జర్మనీ కంపెనీకి ఇవ్వడంలో అప్పటి మేనేజింగ్ డైరక్టర్ వళ్లియప్పన్; ఇప్పుడు మేనేజింగ్ డైరెక్టర్ కాబోతున్న వ్యాస్ అనే అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. 250 కోట్ల లోపు అంచనా వేసిన పనిని 500 కోట్లకు పెంచిన కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారు వీరు. పైపెచ్చు వారా పని సక్రమంగా చేయకుండా, చెత్తతో సమానమైన సాంకేతిక పరిజ్ఞానం వాడడం వల్ల ఒక్కొక్క టన్ను బొగ్గు ఉత్పత్తికి 246 రూపాయల అదనపు ఖర్చు పెట్టవలసి వస్తున్నది సింగరేణి కంపెనీ. ఈ అధికారుల అవినీతి వల్ల ఈ గని త్రవ్వకంలో కనీసం వెయ్యి

కొరవ 8 పేజీలో


WHAT GROWING FAMILIES NEED.

The BPL 250L Frost-free with two innovative options.



BPL

Features: • Large Capacity Freezer • Chiller Tray • Humidity Controlled Vegetable Compartment (only in 3-door model) • Adjustable Shelves • And more.

Models available: 3 & 4-door 350L, 2-door 300L, 2-door 185L

BPL FROST-FREE

Authorised Sales & Service Main Dealer

BABU ELECTRONICS

Trunk Road, Nellore, Phone: 24212





బి.పి.ఎల్. కలర్, పోర్టబుల్ కలర్, బ్లాక్ & వైట్ టి.వి.లు, టేప్ రికార్డర్లు, వాషింగ్ మిషన్లు, టెలిఫోన్స్, రిఫ్రిజిరేటర్స్, ఇతర గృహోపకరణములకు

సేల్స్ & సర్వీస్ మెయిన్ డీలరు

సాయి ఏజన్సీస్

(BPL Exclusive Show Room)

K.A.C. ప్లాజా, R.R. వీధి, నెల్లూరు

BPL



